# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

https://epaper.telanganaveena.com/

DYNAMIC 5:00PM

బుధవారం / 14.02.2024

# బండ్ల గణేష్‌కు షాక్.. ఏడాది జైలు శిక్ష




**తెలంగాణవీణ,హైదరాబాద్ :** చెక్ బౌన్స్ కేసులో సినీ నిర్మాత, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ లీడర్ బండ్ల గణేష్‌కు ఒంగోలు కోర్టు ఏడాది జైలు శిక్ష విధించింది. ఈ కేసుకు సంబంధించిన విచారణ ఒంగోలు రెండో అదనపు మెజిస్ట్రేట్ కోర్టులో జరిగింది. చెక్ బౌన్స్ కేసు మీద విచారణ అనంతరం ఒంగోలు కోర్టు బండ్ల గణేష్‌కు సంవత్సరం పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది. అలాగే 95 లక్షల జరిమానా విధించింది2019లో ముప్పాళ్ళ గ్రామానికి చెందిన జెట్టి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి వద్ద బండ్ల గణేష్ 95 లక్షలు తీసుకున్నారు. ఆ తర్వాత ఆ మొత్తానికి పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్ పేరుతో చెక్కు ఇచ్చారు. అయితే ఈ చెక్ బౌన్స్ కావటంతో వెంకటేశ్వర్లు కేసు పెట్టారు. ఈ చెక్ బౌన్స్ కేసుపై ఒంగోలు రెండో అదనపు మెజిస్ట్రేట్ కోర్టులో విచారణ జరగ్గా.. విచారణకు బండ్ల గణేష్ సైతం హాజరయ్యారు. అయితే ఈ కేసులో బండ్ల గణేష్‌కు ఏడాది జైలు శిక్ష విధించిన కోర్టు.. 95 లక్షల రూపాయల జరిమానా కూడా విధించింది. అయితే కోర్టు తీర్పుపై అప్పీలు చేసుకునేందుకు నెలరోజుల గడువు ఇచ్చింది.

# రెండో రోజు రైతుల ఆందోళన





**తెలంగాణవీణ,జాతీయం :** పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం చేయడం సహా ఇతర సమస్యలు పరిష్కరించాలని ఢిల్లీ చలోకు పిలుపునిచ్చిన రైతులు బుధవారం కూడా మార్చ్‌ను కొనసాగిస్తున్నారు. ఆందోళనల్లో పాల్గొనేందుకు మరింత మంది రైతులు రానున్నారనే సమాచారంతో భద్రతా బలగాలు మరింత అప్రమత్తమయ్యాయి. పంజాబ్, హరియాణా సరిహద్దులతో పాటు ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. భారీగా RAF బలగాలను మోహరించారు. సరిహద్దుల వద్ద మరిన్ని కాంక్రీటు దిమ్మెలు, ముళ్ల కంచెలు ఏర్పాటు చేశారు. డ్రోన్లతో ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. శంభు సరిహద్దు గ్రామాల మీదుగా పెద్ద వాహనాలు వెళ్లకుండా అధికారులు రోడ్డుపై భారీ కందకాలు తవ్వారు. దిల్లీ సరిహద్దుకు చేరుకున్న రైతులు రాత్రంతా రోడ్లపైనే గడిపారు. ఆందోళనల్లో పాల్గొనేందుకు వచ్చిన వారి కోసం బుధవారం ఉదయం టీ, అల్పాహారాన్ని సిద్ధం చేశారు. ప్రభుత్వం ఎలాంటి చర్యలకు ఉపక్రమించినా, తమ డిమాండ్లు నెరవేరే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని రైతు సంఘాల నాయకులు స్పష్టం చేశారు. అయితే, రైతులు కొత్త డిమాండ్లు చేస్తున్నారని, వాటిపై నిర్ణయం తీసుకునేందుకు సమయం పడుతుందని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు. శాంతి భద్రతలకు ఆటంకం కలిగించొద్దని వారికి విజ్ఞప్తి చేశారు.

# అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత..



**తెలంగాణవీణ,హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర హైడ్రామా నడిచింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బారికేడ్లు పెట్టి పోలీసులు అడ్డుకున్నారు. లోపల అసెంబ్లీలో నిలువరించడం, బయట నిలువరించడం ఏంటంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫైరయ్యారు. కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందంటూ నిరసనకు దిగారు. కంచెలు తొలగిస్తామని, అసెంబ్లీ దగ్గర కంచెలు ఏర్పాటు చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకు బీఆర్ఎస్ సభ్యులకు వాగ్వాదం చోటుచేసుకుంది. మీడియా పాయింట్ వద్దకు ఎందుకు వెళ్లకూడదు అంటూ కేటీఆర్, హరీష్ రావు పోలీసులతో వాదించారు. సభ జరుగుతున్న సమయంలో మాట్లాడవద్దనే నిబంధనలు వున్నాయన్నారు పోలీసులు. ఎప్పుడులేని కొత్త నిబంధనలు ఏంటని పోలీసులతో కేటీఆర్, హరీష్‌రావు వాగ్వాదం చేశారు. అయినా బీఆర్ఎస్ సభ్యులను పోలీసులు అనుమతించలేదు. దీంతో బీఆర్ఎస్ సభ్యులకు, పోలీసులకు తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. దీంతో అక్కడే బీఆర్ఎస్ సభ్యులు నేలపై కూర్చొని నిరసనలు తెలిపారు.

# ఏపీలో ఐఏఎస్‌ల బదిలీలు..



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

AIS – Transfer and Posting of AIS Officers – Notified

GENERAL ADMINISTRATION (SC.A) DEPARTMENT

G.O. Rt. No.351 Dated 14-02-2024

ORDER:

The following transfers and postings of certain AIS Officers is ordered with immediate effect:-

i. Sri Sumit Kumar, IAS (2014), Collector & District Magistrate, Alluri Sitharama Raju District is transferred and posted as Collector & District Magistrate, West Godavari District vice Smt P. Prasanthi, IAS (2014) transferred.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

**తెలంగాణవీణ,ఏపీ బ్యూరో :** ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది ప్రభుత్వం.. అల్లూరు సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా ఉన్న సుమిత్ కుమార్‌ను పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు.. ఇక, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌గా ఉన్న పి. ప్రశాంతిని అగ్రికల్చర్ మార్కెటింగ్ డైరెక్టర్ గా బదిలీ అయ్యారు.. మరోవైపు పౌరసరఫరాల శాఖ డైరెక్టర్‌గా ఉన్న ఎం. విజయ సునీతను అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ గా బదిలీ చేశారు.. ఇక, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీగా ఉన్న జి. వీరపాండ్యన్‌కు డైరెక్టర్ అదనపు బాధ్యతలు అప్పగించారు.. మరోవైపు ఐఎఫ్ఎస్ అధికారి రాహుల్ ప పాండ్యేకు పోస్టింగ్ ఇవ్వని ప్రభుత్వం.. జీఏడీలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఐఏఎస్ అధికారుల బదిలీలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం కింది ఉత్తర్వులను పరిశీలించండి..

# ఏపీపీఎస్సీ గ్రూప్-2 ప్రిలిమ్స్ హాల్‌టికెట్లు విడుదల

APPSC

**తెలంగాణవీణ,ఏపీ బ్యూరో :** రాష్ట్రంలో గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు ఏపీపీఎస్సీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో గ్రూప్ 2 పరీక్ష హాల్‌టికెట్లను ఏపీపీఎస్సీ బుధవారం (ఫిబ్రవరి 14) విడుదల చేసింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కమిషన్ అధికాబలిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్ని పరీక్ష కేంద్రాల్లో ఫిబ్రవరి 25వ తేదీన ప్రిలిమ్స్ రాత పరీక్ష నిర్వహించనున్నారు. పరీక్ష రోజున ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఆఫ్‌లైన్ విధానంలో ఆబ్జెక్టివ్ పద్ధతిలో నిర్వహించనున్నారు. ఏపీపీఎస్సీ గ్రూప్-2 ప్రిలిమ్స్ హాల్‌టికెట్ల కోసం ఇక్కడ క్లిక్ చేయండి. కాగా మొత్తం 897 గ్రూప్-2 పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. వీటిల్లో ఎగ్జిక్యూటివ్ పోస్టులు 331, నాన్-ఎగ్జిక్యూటివ్ పోస్టులు 566 వరకు ఉన్నాయి. ఈ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4.83 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. డిసెంబర్ 21వ తేదీ నుంచి జనవరి 17 వరకు ఆన్‌లైన్‌లో ఏపీపీఎస్సీ దరఖాస్తులు స్వీకరించింది. స్క్రీనింగ్ టెస్ట్, మెయిన్ ఎగ్జామినేషన్, కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్, ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. మెయిన్స్ పరీక్ష తేదీని త్వరలో ప్రకటించనున్నారు.

# కాలిఫోర్నియాలో పిల్లలతో సహా భారతీయ కుటుంబం మృతి..

- ఇంట్లోనే విగతజీవులుగా పడివున్న నలుగురు.. మర్డర్ - సూసైడ్‌గా పోలీసుల అనుమానాలు
- బెడ్‌రూమ్‌లో పిల్లల మృతదేహాలు.. బాత్‌రూమ్‌లో దంపతుల డెడ్‌బాడీస్ గుర్తింపు
- కుటుంబ సభ్యుల సమాచారం మేరకు తనిఖీకి వెళ్లిన పోలీసులు



**తెలంగాణవీణ,అంతర్జాతీయం :** అమెరికా కాలిఫోర్నియాలో దారుణం చోటు చేసుకుంది. భారతీయ దంపతులు, తమ ఇద్దరు పిల్లలతో కలిసి మరణించారు. 2 మిలియన్ డాలర్ల విలువైన ఇంటిలో విగతజీవులుగా కనిపించారు. మరణించిన వ్యక్తుల్ని ఆనంద్ సుజిత్ హెన్రీ, 42, అతని భార్య అలిస్ ప్రియాంక, 40, మరియు వారి 4 సంవత్సరాల కవల పిల్లలు నోహ్ మరియు నీతాన్‌లుగా గుర్తించారు. ఈ ఘటనను హత్య–ఆత్మహత్యగా పోలీసులు అనుమానిస్తున్నారు. మరణించిన వ్యక్తులపై తుపాకీ గాయాలు కనిపించాయి.ఇంట్లో ఎవరూ ఫోన్ తీయకపోవడంతో వారి కుటుంబ సభ్యుల్లో ఒకరు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. భారతీయ–అమెరికన్ జంట ఆనంద్, ఆలిస్ బాత్రూమ్‌లో తుపాకీ గాయాలతో చనిపోయారు. కవల పిల్లలు బెడ్‌రూమ్‌లో మరణించి ఉన్నట్లు గుర్తించారు. వారి మరణానికి ఇంకా స్పష్టమైన కారణాలు తెలియరాలేదు. ఇంట్లోకి ఎవరూ కూడా బలవంతంగా ప్రవేశించిన ఆనవాళ్లు కనిపించలేదని, తాము కిటికీ ద్వారా ఇంట్లోకి ప్రవేశించిన తర్వాత నలుగురు మరణించి ఉన్నట్లు కనుగొన్నామని పోలీసులు వెల్లడించారు. బాత్‌రూమ్‌లో 9 ఎంఎం పిస్టల్, లోడెడ్ మ్యాగజైన్ స్వాధీనం చేసుకున్నారు.ఈ జంట 2020లో 2.1 మిలియన్ డాలర్లతో విలాసవంతమైన ఇంటిని కొనుగోలు చేశారు. కేరళకు చెందిన ఈ కుటుంబం గత 9 ఏళ్లుగా అమెరికాలో నివసిస్తోంది. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన ఆనంద్, సీనియర్ అనలిస్ట్ అయిన ఆలిస్ రెండేళ్ల క్రితం న్యూజెర్సీ నుంచి శాన్ మాటియో కౌంటీకి మకాం మార్చారు. 2016 డిసెంబర్‌లో ఆనంద్ విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు కోర్టు రికార్డులు సూచిస్తున్నాయి, అయితే విచారణ పూర్తి కాలేదు.

# వాలెంటైన్స్ డే స్పెషల్..





# 'విశ్వంభర' షూట్ కి బ్రేక్ భార్యతో చిరు స్పెషల్ ట్రిప్..



**తెలంగాణవీణ,హైదరాబాద్ :** మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం తన తాజా చిత్రం 'విశ్వంభర' షూటింగ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా కోసం ఆయన రెండు వారాల పాటు షూటింగ్ లో బిజీగా గడిపారు. తాజాగా షూటింగ్ కు ఆయన చిన్న బ్రేక్ ఇచ్చారు. తన భార్య సురేఖతో కలిసి ఆయన హాలిడే ట్రిప్ కు అమెరికాకు బయల్దేరారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా స్వయంగా వెల్లడించారు. తన అర్ధాంగి సురేఖతో కలిసి షార్ట్ హాలిడే కోసం అమెరికాకు వెళ్తున్నానని చిరు చెప్పారు. యూఎస్ నుంచి వచ్చిన వెంటనే 'విశ్వంభర' షూటింగ్ లో పాల్గొంటానని తెలిపారు. అందరికీ వాలెంటైన్స్ డే శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. ఫ్లైట్ లో వెళ్తున్న ఫొటోను షేర్ చేశారు.